కర్నూలు | నంద్యాల
వార్త
24 మార్చి, 2024 ఆదివారం, పేజీలు 4


# అందరు కలిసి కట్టుగా విజయమే లక్ష్యంగా పని చేయండి

నంద్యాల, మార్చి 23,ప్రభాతవార్తప్రనిధి : రానున న్న సార్వత్రిక ఎన్నికల్లో అదికార పార్టి అగడాలను తట్టుకుని విజయమే లక్ష్యంగా అందరు కలిసి కట్టుగా పని చేయాలని పార్టి జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబునా యు డు పార్టి అభ్యర్థులకు ఇంచార్జిలకు పిలుపు నిచ్చారు. శనివారము రాన్ను సార్వత్రిక ఎన్ని కల కోసం టికెట్లు కేటాయించిన అభ్యర్థులు ఎంఎల్ఏ యంపి స్థానాలు పొం దిన వారు అలాగే టికెట్టు రాని వారు కూడా పార్టి కోసం పని చేయాలిన అలా చేస్తే రాన్ను కాలంలో వారికి మంచి భవిషత్తు ఉంటుందని చెప్పారు. అలా కాకుండా మా దారి మాదిలే అనుకుంటు మీ భవిషతు ంతను ఎవరు కాపాడలేరని అన్నట్లు అక్కడి పార్టి వర్గాల ద్వారా సమాచా రము. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి చాలా మంది టికెట్ల కోసం అశావాహు లు పోటీ పడ్డారు కాని అందులో కొందరిక మాత్రమే టికెట్టు లబించిందని చెప్పారు. అయితేరాని వారు కాస్త సమన్వయమబు పాటించి పారిట అదికారములోకి రావడానికి సహకరిస్తే అలాంటి వారికి మంచి పలితాలు ఉంటాయని అన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నంద్యాల, జిల్లాలో కొందరికి ,కర్నూలు జిల్లాలో మరికొందరు అభ్యర్తులకు ఇవ్వలేక పోయిన మాటా వాస్తమే కాని సామాజిక సమీకరణాలు, అక్కడి అదికార పార్టి బలా బలాలును బేరిజు చేసుకుని అక్కడి రాజకీ యాలకు అనువుగా పార్టి అభ్యర్థులను నిలబె ట్టిందని చెప్పారు. ముఖ్యంగా ఎన్నికలపై ఫోకస్ పెట్టాలని పార్టి అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు సూచి ంచారు. అలాగే అవతలి అభ్యర్థి మీద గెలువడముపై సలహా లు, సూచనలు అందించారు. ఈ కార్యక్ర మంలో నంద్యాల జిల్లాలోని మాజీ మంత్రి అళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి భూమా అఖిలప్రియ బనగానపల్లె మాజీ ఎంఎల్ఏ ,అభ్యర్థి,బిసి జనార్దనరెడ్డి, మాజీ మంత్రి నంద్యాల అభ్య ర్థి యన్‌యండి ఫరూక్,మాజీ యంయల్ఏ శ్రీశైలం అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి, పాణ్యం అభ్యర్థి చరితారెడ్డి, నందికోట్కూరు అభ్యర్థి గిత్తా జయసూర్య,డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, నంద్యాల యంపి అభ్యర్థి బైరెడ్డి శబిరి, రాయదుర్గ అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు, ఉరువకొండ అభ్యర్థి పయ్యావులకేశవ, అలాగే రాష్ట్ర కార్యదర్శి లాయరు తులవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీలు ప్రచారాలకు..
# అనుమతి తీసుకోవాలి



కర్నూలు న్యూసిటీ, మార్చి 23, ప్రభాతవార్త: రాజకీయ పార్టీలు ప్రచారాలకు అనుమతులు తీసుకోవాలని కలెక్టరు రిటర్నింగ్ అధికారులను అదేశించారు. శనివారం ఎన్నికల అంశాలపై ఆర్వోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టరు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ప్రచారాలు నిర్వహిస్తున్నారా అన్న అంశంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ ఆ విధంగా నిర్వహించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రిటర్నింగ్ అధికారులు అనుమతులు ఇచ్చిన వాటి వివరాలు గురించి ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంపిడిఓలకు పంపిచాలని తద్వారా అనుమతి దేనికి ఉందో లేదో వారికి తెలుస్తుందన్నారు. సివిజిల్ యాప్‌లో ఫిర్యాదులు 0గా ఉన్నాయంటే సంబంధిత యాప్ మీద ప్రజలకు అవగాహన లేదన్నారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఎక్కడైనా ఉల్లంఘించినట్లయితే సంబంధిత యాప్‌లో ఫిర్యాదులు చేయవచ్చనే విషయం గురించి ప్రచారం నిర్వహించాలన్నారు. అదేవిదంగా వారం వారం ప్రెస్ బ్రీఫింగ్ పొలిటికల్ పార్టీ సమావేశాలు నిర్వహించి ఈఅంశంపై తెలియజేయాలని కలెక్టరు రిటర్నింగ్ అధికారులను అదేశించారు. మార్చి 30న, ఏప్రిల్ 1న పిఓ, ఎపిఓలకు 4 సెషన్స్‌లో ఎమ్మార్సీ కన్వెన్షన్ సెంటర్లో శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిసెషన్స్‌లో 1200 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్కొసెషన్స్‌లో 90 టెబుల్స్,90ఈవిఎంఎస్ టెబుల్స్‌కు 1015 మందికి మించకుండా హాండ్స్ అన్ ట్రైనింగ్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి అర్డర్‌లను కూడ సిద్దం చేశామని సంబంధిత ఆర్డర్‌లను రిటర్నింగ్ అధికారులకు, హెచ్‌ఓడిలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో పాణ్యం రిటర్నింగ్ అధికారి జాయింట్‌కలెక్టరు నారాపురెడ్డి మౌర్యా, కర్నూలు రిటర్నింగ్ అధికారి మున్సిపల్‌కమిషనర్ భార్గవ్‌తేజ, ఆధోని సబ్ కలెక్టరు శివనారాయణ్ శర్మ,కోడుమూరు, పత్తికొండ,ఎమ్మిగనూరు, మంత్రాలయం, కర్నూలు రిటరి న్నింగ్ అధికారులు, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానంలో అంతర్గత బదీలీలు..
# నిలుపుదల ఎందుకు...?



శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23,ప్రభాతవార్త : శ్రీశైలదేవస్థానంలో శుక్రవారంనాడు దేవస్థానంలోని ఉద్యోగుల అంతర్గత బదీలీల జాబిత ఉత్తర్వులను క్షేత్ర పరిపాలనాధికారి డి.పెద్దిరాజు అదేశాల మేరకు విడుదల చేయడం జరిగింది.దేవదాయశాఖలో పాలన సౌలభ్యంను దృష్టిలో ఉంచుకోని ఉద్యోగులందరిని ప్రతి మూడు నెలలకు ఒకసారి అంగర్గత బదీలీలు నిర్వహించాలని ఉత్తర్వులు కూడా ఉన్నాయి.ఈ నేపధ్యాంలోనే సహాయ కార్యనిర్వహణాదికారి మొదలుకోని పర్యవేక్షకులు,సీనియర్ అసిస్టెంటులు తదితర విబాగాల వారిగా అంతర్గత బదీలీలను అమలు పరుస్తూ లేఖ విడుదల చేయడం జరిగింది.అయితే ఈ బదీలీలపై మీడియా చానాళ్లల్లో కూడా ప్రచురించడం జరిగింది.అధికారికంగా విడుదల చేసిన ఉత్తర్వులు తాత్కలికంగా నిలుపుదల చేయడం జరిగిందని ఉద్యోగుల్లో చర్చగా మారింది.నిలుపుద ప్రక్రియను మాజీ ప్రజాప్రతినిధి పలుకుబడిని ఉపయేగించారన్నా ఆరోపణలు వినబడుచున్నాయి.దేవస్థానం నిలుపుదలకు గల కారణాలు మాత్రం వెల్లడిపరచలేదు.ఏ కారణంతో నిలుపుదల జరిగింది అన్న విషయం మాత్రం ప్రశ్నర్థాకంగా మారింది.దేవస్థానం ఉద్యోగుల్లో కొందరు రాజాకీయ నాయకులు పలుకుబడిని ఉపయేగించి నిలుపుదల చేసారన్నా ఆరోపణలు వెల్లడిఅవుతున్నాయి.అదే విధంగా అంతర్గత బదీలీలు అనేవి కూడా ఉద్యోగుల్లో కొందరికి మాత్రమే జరుగుతున్నాయని,పారధర్శకంగా జరగడంలేదని కొందరు ఉద్యోగులు అవేదన వెల్లబుచ్చుతున్నారు.రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకోని,పలుకుబడి ఉపయేగించే వారికి మాత్రం అంతర్గత బదీలీలు నామ మాత్రంగానే ఉంటున్నాయని ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి.దేవదాయశాఖ నిబందనల మేరకు అంతర్గత బదీలీలు అనేది అన్ని విబాగాల్లో పారదర్శకంగా నిర్వహించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## 29న నంద్యాలకు
# నారా చంద్రబాబు రాక



నంద్యాల విద్య, మార్చి 23, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు వివిధ జిల్లాల పర్యటనలో భాగంగా ఈనెల 29 న ఉమ్మడి నంద్యాల, కర్నూలు జిల్లాల్లో పర్యటించనున్నట్లు నంద్యాల టిడిపి పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి తెలిపారు. 28న అనంతపురం జిల్లాలో పర్యటన ముగించుకొని 29 ఉదయం కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రజాగళం యాత్ర చేపట్టనున్నారు. అనంతరం నంద్యాల జిల్లాలోని ఎస్సీ నియోజకవర్గమైన నందికోట్కూరులో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నారు. అనంతరం కర్నూలు పట్టణంలో సాయంకాలం రోడ్డుషో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు టిడిపి నాయకులు రోడ్‌మ్యాప్‌ను తయారు చేశారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కర్నూలు జిల్లా ముగిసిన తరువాత 30న కడప జిల్లాలో పర్యటించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# టీబీని తరిమికొడదాం..!

:-సైలెంట్‌గా విజృంభిస్తున్న టిబి..
:-జిల్లాలో పెరుగుతున్న క్షయ బాధితులు..
:-సిగరెట్, మద్యపానం, అవగాహన లోపమే కారణం..
:-సరైన చికిత్సతోనే వ్యాది నయం..
:-నేడు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం..



2లో

కోసిగి, మార్చి 23, ప్రభాతవార్త : "ప్రాణాంతకమైన వ్యాది క్షయ..అందుకే అలాంటి రోగులపై ప్రతి ఒక్కరు చూపాలి దయ.. మద్యపానం, సిగరెట్ దురలవాట్ల వల్ల ఏటా క్షయ(టిబి) వ్యాది విస్తరిస్తోంది. యుక్త వయసు వారు కూడా ఈ రోగం బారిన పడుతున్నారు. జిల్లాలో ఈ వ్యాదిగ్రస్తులు రోజు రోజుకు పెరిగి పోతున్నట్లు మెడికల్ రికార్డుల ద్వారా తెలుస్తోంది..నేడు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం".. ఆదోని క్లస్టర్ పరిదిలో ఉన్న 5 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల(పిహెచ్‌సి) పరిదిలో ఇప్పటి వరకు దాదాపు 435 మంది వరకు ఈ వ్యాది బారిన పడినట్లు టిబి యూనిట్ అదికారులు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా కోసిగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోనే దాదాపుగా 125 మంది రోగులు, పెద్దతుంబళం పిహెచ్‌సిలో 53 మంది, బదినేహాలులో 34 మంది, కౌతాళంలో 49, పెద్దహరివాణం పరిదిలో 40 మంది టిబి రోగులు నమోదైనట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది.. ముఖ్యంగా మద్యం విపరీతంగా సేవించడంతోనే దేహంలో ఉండే వ్యాది నిరోదక శక్తి క్రమంగా కోల్పోయి ఈ వ్యాది సోకుతున్నట్లు వైద్యులు వివరిస్తున్నారు..ప్రధానంగా నిరక్షరాస్యత, అవగాహన లేకపోవడం, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం వంటి కారణాలతో క్షయ రోజు రోజుకూ పెరుగుతున్నట్లు వివరిస్తున్నారు. భారతదేశ వాతావరణ పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే సుమారు 90 శాతం మందిలో క్షయ వ్యాదికి కారణమైన బ్యాక్టిరియా క్రిమి రహితంగా ఉంటుందని, ఎప్పుడైతే వ్యాధి నిరోదక శక్తి క్షీణిస్తుందో అప్పుడు బ్యాక్టిరియా ఊపిరితిత్తులు, కాలేయంలాంటి అవయవాలపై ప్రభావం చూపి క్షయకు దారితీస్తుందని డాక్టర్లు తెలుపుతున్నారు. ముఖ్యంగా హెచ్‌ఐవి లక్షణాలు ఉన్న వారిలో ఈ వ్యాది ముందుగానే వస్తుంది. ఇది ముదిరితే మనిషికి ప్రమాదకరం..

**క్షయ వ్యాది లక్షణాలు:-**వ్యక్తికి రెండు వారాలు వరుసగా దగ్గు వచ్చినట్లైతే అది టిబిగా గుర్తించి ఆసుపత్రికి వెళ్లాలి.. టిబి వచ్చిన వారు ఒంట్లో శక్తినంతా కోల్పోయి చాలా సన్నగా తయారవుతారు. సాయంత్రం వేళలో శరీరం వేడెక్కుతుంది. ఆకలి మందగించి పోతుంది. క్రమంగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. కాలేయానికి సోకితే కడుపు ఉబ్బడం, కడుపులో నొప్పిలేవడం, కామెర్లు లాంటివి వస్తాయి..ఇక ఆడవారిలో గర్భాశయానికి సోకితే పిల్లలు పుట్టకపోవడం, నెలసరి ఆగిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి..

**క్షయ ఎలా సోకుతుంది:-**ఈ క్షయ వ్యాధి ఎలా సోకుతోందనే విషయాన్ని సంబందిత డాక్టర్లు ఇలా సూచిస్తున్నారు.

టిబికి కారణమైన మైక్రో బ్యాక్టిరియ ట్యూబర్‌క్యూలోజం(టిబి) అనే బ్యాక్టిరియా.. ఇది మానవుని దేహంలో గోర్లు, వెంట్రుకలు తప్ప మిగతా అన్ని అవయవాల్లో నివసించు గలిగే సామర్థ్యం ఉంటుంది. ఇది అంటు వ్యాది..టిబి బాదితులు బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేసినా, దగ్గినా ఇది వాతావరణంలోకి ప్రవేశిస్తుంది. అయితే వ్యాది నిరోదక శక్తి ఉన్నవారికి ఈ బ్యాక్టిరియాతో ప్రమాదం ఉండదు. అలాగే 90 శాతం మంది వ్యక్తుల్లో అంతర్గతంగా ఈ బ్యాక్టిరియా క్రిమి రహితంగా ఉంటుంది. సిగరెట్, మద్యం సేవించటం మానవునిలోని వ్యాది నిరోదక శక్తి తగ్గి బ్యాక్టిరియా క్రిమి సహితమవుతుంది. దీని ప్రభావంతో దగ్గు రావడంతో పాటు తెమడ కూడా వస్తుంది. ఇవి వరుసగా రెండు వారాలు వచ్చినట్లయితే క్షయ సోకినట్లు నిర్ధారణ చేసుకోవచ్చు. దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం కూడా కావచ్చు.. అలాగే చిన్న పిల్లలకు మెడపై ఏమైనా గడ్డలు వచ్చినట్లయినా అదీ కూడా టిబికి అవకాశం ఉండవచ్చు..

## వైభవంగా శ్రీప్రహ్లాద వరదస్వామి అమృతవల్లి
# అమ్మవార్ల కళ్యాణోత్సవం



ఆళ్లగడ్డ, మార్చి 23, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో శనివారం ఉదయం స్వామివార్లకు అభిషేకం, సాయంత్రం గజవాహనంపై ఊరేగించి రాత్రి శ్రీప్రహ్లాదవరదస్వామికి శ్రీదేవి,భూదేవి సమేత శ్రీఅమృతవల్లి అమ్మవార్ల తీరు కళ్యాణోత్సవం కదు రమణీయంగా వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు తీలకిస్తుండగా ఉత్సవ మూర్తులు శ్రీప్రహ్లాదవరస్వామి ఆమృతవల్లి అమ్మవారిని అర్చకోత్తములు ప్రత్యేకంగా అలకరించి ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు నిర్వహించిన ఎదుర్కోల కార్యక్రమం భక్తులను అలరించింది. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానంల నుండి అర్చకులు పట్టువస్త్రాలను స్వామివారికి సమర్పించారు. కళ్యాణమండపానికి చేరుకున్న ఉత్సవ మూర్తలకు ప్రధాన అర్చకులు వేణుగోపాల అచార్యుల అధ్వర్యంలో వేదమంత్రాల మధ్య కంకణధారణ, జిలకర్ర, బెల్లం, మాంగల్యధారణ కార్యక్రమం చూడముచ్చటగా జరిగింది. అహోబిలం 46వ పీఠాధిపతి కళ్యాణం వీక్షిస్తుండగా స్వామి అమ్మవార్ల పేరిట అర్చకులు పాదాల చెంతన ముత్యాల తలంబ్రాలు పోశారు. స్వామివార్ల తిరు కళ్యాణోత్సవం భక్తులు తిలకించి భక్తితో పరవశులయ్యారు.



# మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కర్నూలు, నంద్యాల వైసీపీ జిల్లాల కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కాటసాని

2లో

నంద్యాల క్రైం, మార్చి 23, ప్రభాతవార్త: ఈనెల 28న నంద్యాల్లో నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైసీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల కోఆర్డినేటర్ రామసుబా ్బరెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం నంద్యాల పట్టణంలోని ఉదయానంద రెసిడెన్సి కాన్ఫరెన్స్ హాల్‌లో నంద్యాల జిల్లా వైసీపీ సమన్వయకర్త ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్య క్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి, మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర ్బంగా వైసీపీ జిల్లా కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 27వ తేది వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్ర సభను ఇడుపులపాయలో ప్రారంభించి ఈనెల 28న నంద్యాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న మేమంతా సిద్ధం బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈసభలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాల్లో చేసిన సుపరిపాలన, నాడు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామిలు, వాగ్దాలు, మేనిఫెస్టో అమలుచేసే విధానాన్ని, ప్రజలకు జరిగిన మేలు గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోను భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా జగన్‌మోహన్‌రెడ్డి పరిగణించి ఇచ్చిన ప్రతిహామీలను 90 శాతం అమలుచేశారన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో అవకాశం కల్పించాలని కోరారు. నంద్యాల్లో చేపట్టనున్న మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయడానికి కృషిచేయాలని కోరారు.



# నవ నందులో కోటలో 2024లో రసవత్తర పోటీ



నంద్యాల, మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి : 2024 ఎన్నికలనే కురుక్షేత్రములో విద్యావంతులు పార్లమెంటు పోటీ పడుతుండముతో పోటీ రసవత్తరముగా మారింది.నవనందుల కోట దేశ చిత్రపటములో ఎంతో పేరొందిన పార్లమెంటు అలాంటి పార్లమెంటునుండి అభ్యర్థులను ఎంపిక చేయడమంటే అశామాశాదు అందుకే రెండు ప్రదాన ప్రాంతీయ పార్టిలు ఎంతో విలువలు కలిగిన వారినే ఎంపిక చేయడము జరిగింది. ఇందులో వైసిపి పార్టి తరుపున వ్యవసాయరంగములో పట్టా పుచ్చుకున్న యంపి పోచానే తిరిగి అభ్యర్థిగా ఎంపిక చేయగా తెలుగు దేశం పార్టి మాత్రము గత అభ్యర్థిని మరుస్తు నూతనంగా రాజకీయాలోకి అడుగుపెట్టుతున్న వైద్యరాలు అయిన బైరెడ్డి శబరిని ఎంపిక చేయడము చాలా హర్శినీయము.ముఖ్యంగా నంద్యాల పార్లమెంటు అనే మన ఇండియా చిత్ర పటములో ఎంతో పేరున్న పార్లమెంటు నియోజక వర్గం ఇక్కడినుండి దేశాన్ని పాలించిన మహానువులు ఎన్నుకోబడ్డారు. ముఖ్యంగా మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, మాజీ ప్రదానీ స్వర్గీయ పివినరసింహారావులు ప్రాతినిద్యము వహించిన పార్లమెంటు కాబట్టి దీనికి డిల్లీలో చాలా ప్రాముఖ్యత ఉంది. అందుకే ఇక్కడి నుండి పోటీ చేసే అభ్యర్థుల విషయంలో పార్టిలు ఒకటికి రెండు,మూడు దఫాలు అలోచించి మరీ ఎంపిక చేస్తారు.పోచా విషయానికి వస్తే ఈయన రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి ఈయన రేనాటి గడ్డగా పేరొందిన ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన వ్యక్తి.ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న వీరసరసింహారెడ్డి, దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి పుట్టిన గడ్డలోమపుట్టి వ్యవసాయ రంగములో పట్టపుచ్చుకున్న వ్యక్తి పోచా అందుకే రెండు మారు కూడా వైసిపి పార్టి పోచానే ఎంపిక చేసింది.ఈయన తెలుగు దేశం పార్టి అభ్యర్థి విషయానికి వస్తే బైరెడ్డి శబరి వైద్యరంగము పట్టా పుచ్చుకున్నారు. ఈమె సీరియర్ నాయకీయ నాయకుడు పేరున్న బైరెడ్డి శేషశయనారెడ్డి మనుమరాలు,ఈయన నందికోట్కూరు నుండి 1978, 19831989 మూడు సార్లు ఎమ్మెల్‌ఒక సారి ఎమ్మెల్సీగా అలాగే 1983 స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తి మనుమరాలు, ఈయన 1962నుండి 1970వరకు స్వీకరుగా కూడా పని చేసిన వ్యక్తి దీనికి తోడు కోవెలకుంట్ల నియోజక వర్గానికి ప్రాతినిద్యము వహించిన బివినరసింహారెడ్డికి కూడా ఈమె మనుమరాలుఅలాగే ఈమె తల్లి బైరెడ్డి బారతి ఎంయస్‌సిపుడ్ టెకా న్నలజీలో గోల్డుమెడల్ సాదించారు. అలాగే తండ్రి రెండు నందికోట్కూరు నుండి 1994,1999 రెండు పర్యాయాలు ఎమ్మెయల్‌గా విజయం సాదించారు. అలాగే సేవారంగములో అరి తేరిన వ్యక్తి చెంచు దలిత కాలనీల్లో ఉచిత వైద్యశజబిరాలు ఏర్పాటు చేసి కార్పరేట్ అసుపత్రులకు దీటుగా పేదవలకు వైద్య సేవలు అందించారు.

2లో

# రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

**- జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి**



నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి: సాధారణ ఎన్నికలు–2024 కోసం ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ కమిటి నుండి సోషల్ మీడియా, కెబుల్ ఛానల్స్ ద్వారా ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఛాంబర్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. డిఆర్వో పద్మజ, ఎంసిఎంసి సభ్యులు ప్రభాకర్ చౌదరి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర ్బంగా జేసి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా సోషల్ మీడియా, కెబుల్ చానల్ ్స ద్వారా ప్రసారమయే ్యరాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి కచ్చితంగా తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన అదేశాల మేరకు జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్‌కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈకమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు చెలి ంపు వార్తలను (పెయిడ్ న్యూస్)ఈకమిటీ పర్యవేక్షించి సబంధిత అభ్యర్థి ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. పోటీచేయు అభ్యర్థులు ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్‌మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం మూడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.. స్వీకరించిన ధరఖాస్తులను జిల్లాస్థాయి, ఎంసిఎంసి కమిటీ పరిశీలించి అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. వార్త పత్రికల్లో పోలింగ్ రోజు, ముందురోజు తప్పనిసరిగా ఎంసిఎంసి నుండి అనుమతి పొంది ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాలైన (సోషల్‌మీడియా)ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్ట్రాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్‌సైట్స్ తదితర ప్రసరణ కూడ పరిశీలించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సినిమా హాల్స్‌లో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడ తప్పనిసరిగా ముందస్తు ధృవీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. ఎంసిఎంసి అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సంబంధిత అభ్యర్థులకు నోటీసులు జారీచేయాలని సూచించారు.

## నవ నందులో కోటలో 2024లో రసవత్తర పోటీ

**(మొదటి పేజీ తరువాయి)** అలాంటి ఈమె మొదటి సారిగా తాతల, తండ్రి వారసత్వాలను అంది పుచ్చుకునినంద్యాల పార్లమెంటు అభ్యర్థిగా రంగములోకి వచ్చారు. ఇందుకే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న నవనందుల కోటకు ఒకరు వైద్యరంగములో మరోకరు వ్యవసాయ రంగములో నిచ్చితీర్ధులు

## మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)** వైసీపీ ఇచ్చిన హామిల అమలు, ప్రతిపక్ష టిడిపి పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో అమలు మధ్య తేడాలు ప్రజలకు వివరంగా తెఇయజేయడం జరుగుతుందన్నారు. టిడిపి ఇచ్చిన మేనిఫెస్టోను కేవలం ఓట్లకు మాత్రమే పరిమితం చేశారన్నారు. వైసీపీ ప్రభుత ంలో ప్రజలకు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని సాధించామన్నారు. రాయలసీమలోని రాప్తాదులో సిద్ధం సభ అత్యంత భారీ ఎత్తున నిర్వహించడం జరిగిందని రాప్తాదులో ఆ సభ ఎంతో దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేరీతిలో నంద్యాల్లో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల సభ అనంతరం 29న ఎమ్మిగనూరులో మేమంతా సిద్ధం సభ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఫుడ్‌ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఛైర్మన్ కల్లూరి రామలింగారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదర్, పాంషావలి, అడ్వకేట్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న సభను మంత్రులు బుగ్గన, ఎమ్మెల్యేలు శిల్పా రవి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డిలు పరిశీలించారు.

## గురుకుల పాఠశాలల ప్రవేశపరీక్షల్లో
## సత్తా చాటిన గ్రామీణ విద్యార్థులు

**బేతంచెర్ల, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల్లో ప్రతిభావంతులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంగా నిర్వహించిన డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రవేశపరీక్షల్లో గ్రామీణ విద్యార్థులు సత్తా చాటారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో శంకరాపురంకు చెందిన ముగ్గురు, రుద్రవ రంకు చెందిన ఇద్దరు. సీతారాపురంకు చెందిన ఒకరు, ఎంబాయికుచెందిన ఒకరు, మండ్లవానిపల్లెకు చెందిన ఒకరు, రంగాపురం గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చాటి సీట్లను దక్కించుకున్నారు. అలాగే పలుగ్రామాలకు చెందిన విద్యార్థులు వారి వారి పాఠశాలల నుండి పరీక్షలకు హాజరయి గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు చక్కటి అవకాశం ఏర్పడుతుందని అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## బలపాలపల్లెలో సిఎపిఎఫ్ బలగాల కవాతు

**బేతంచెర్ల, మార్చి 23, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు పోలీస్ ఉన్నతాధికారులు అదేశాల మేరకు సిఐ ప్రియతం రెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయక్‌లు సిఎపిఎఫ్ బేతంచెర్ల పోలీస్ సిబ్బందితో కలిసి మండల పరిధిలోని బలపాలపల్లె గ్రామంలో శనివారం కవాతు నిర్వహించారు. ఈసందర భ్ంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాగా వారి వారి ఓటు హక్కను వినియోగించుకునేందుకు భరోసా కల్పించడమే కవాతు ముఖ్యలక్ష్యమన్నారు. మండలంలోని ప్రతిగ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించడంతో పాటు నిత్యం నిఘా ఉంచుతామని ప్రజలందరు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ఒకరికొకరు సహకరించుకోవాలని ఆయన కోరారు.

## కోడుమూరులో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**కోడుమూరు, మార్చి 23, ప్రభాతవార్త :** స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం 93వ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆ పార్టీ నాయకులు భగత్ సింత్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలని ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు స్వాతంత్ర్య పోరాట సమయంలో భగత్ సింగ్ పోరాట పటిమలను గూరించి నెమరేసుకున్నారు. ఆ పోరాట యోధుని ఆశయ మార్గాలనే ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బి.క్రిష్ణ, బి.రాజు, మునుస్వామి, రంగస్వామి, వీరన్న, లక్ష్మన్న, తిమ్మప్ప, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రారంభం కానున్న
## లక్ష్మి రంగనాయక, రంగల్ దర్వేశి ఖాద్రి తిరునాళ్ల

**గడివేముల, మార్చి23, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని ఉండుట్ల గ్రామ సమీపంలో ఎర్ర కనుమ కొండల్లో వెలిసిన స్వయంభు శ్రీలక్ష్మి రంగనాయకస్వామి రంగల్ దర్వేసి ఖాద్రి తిరునాళ్ల మహోత్సవములు 24వ తేదీన ఆదివారం నుంచి మొదలు కానున్నట్లు ఆలయ ఛైర్మన్ నల్లల ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 24వ తేదీ ఆదివారం రాత్రి స్వామివారికి గరుడసేవ, అదే రోజు రాత్రి రగల్ దర్వేసి ఖాద్రి స్వామికి గని గ్రామం నుంచి గంధం తీసుకుని వెళ్లట, సాయంత్రం స్వామివారి పల్లకిసేవ, 25వ తేదీన సోమవారంపాల్గుణ శు.పౌర్ణమి ఉదయం 10;05 గంటలకు వృషభలగ్నంలో గణపతిపూజ, పుణ్యహవాచనము, కలశస్థాపన మరియు శ్రీశ్రీశ్రీ సమేత లక్ష్మిరంగనాయకస్వామివారి కళ్యాణ హోత్సవం జరుగును. అదేరోజు రాత్రి 9 గంటలకు దేవనర్తకి పూర్తి నాటకం ప్రదర్శించబడును. 26వ తేదీన మంగళవారంరంగల్ దర్వేశిఖాద్రి ఖీస్తీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

**- 25న పొట్టేలు పందెం పోటీలు :** ఈనెల 25వ తేదీన పొట్టేలు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు వరుసగా రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.4 వేలు బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

**- 26న బండలాగుడు పోటీలు :** ఈనెల 26వ తేదీన న్యూ కేటగిరీలో బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు వరుసగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.5 వేలను అందిస్తామన్నారు.

## అత్యంత వైభవంగా పెద్దవంగలి ఉరుసు ప్రారంభం

**చాగలమర్రి, మార్చి23, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దవంగలి గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీశ్రీ దస్తగిరిస్వామి ఉరుసు శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా దస్తగిరిస్వామికి రబ్బాని ఇంటి నుండి మేళతాళాలతో మంగళవాయిద్యాలతో పక్కీర్ల విన్యాసాలతో స్వాముల వారికి గంధం సమర్పిస్తారు. ఈ ఉరుసు మహోత్సవం సందర్భంగా దస్తగిరిసా ్వమి కమిటీ ఆధ్వర్యంలో అక్కడికి వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఉరుసుకు కడప, కర్నూలు జిల్లాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఉరుసుకు వచ్చిన భక్తులు దస్తగిరిస్వామి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహిస్తారు. కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా దస్తగిరిస్వామిని అక్కడికి వచ్చిన భక్తులు నమ్ముతుంటారు. ఉరుసు సందర్భంగా ఎస్ఐ రమణయ్య ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ సేద్యపు ఎద్దులతో బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇందులో మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.15వేలు, మూడవ బహుమతి 14తులాల వెండి, నాల్గవ బహుమతి రూ.10,016లు అందించడం జరుగుతుందని తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ అమర్‌రహే

**వెల్దుర్తి, మార్చి23, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్‌సింగ్ అమర్‌రహే అని ఏపియుడబ్ల్యూజె సంఘం నాయకులు నినదించారు. స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహం ఆవరణలో శనివారం భగత్‌సింగ్ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐజెయు, ఏపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినంను భగత్‌సింగ్‌ను స్మరిస్తూ నిర్వహించారు. మీడియా కమీషన్‌ను వెంటనే ఏర్పాటుచేయాలన్నారు. జర్నలిస్టుల, మీడియా సంస్థల భద్రత కోసం .ఆతీయ స్థాయిలో ఒక ప్రత్యేకచట ్టం చేయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వేజ్‌బోర్డును ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పత్తికొండ నియోజకవర్గ, మండల ఏపియుడబ్ల్యూజె నాయకులు చంద్రశేఖర్, ఓమేంద్ర, మారెన్న, ఈశ్వరయ్య, రాజశేఖర్, అమీర్, నజీర్, రాజు, చిన్న , అంజి, తాజ్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

## టీబీని తరిమికొడదాం..!

**(మొదటి పేజీ తరువాయి)**

**చికిత్స విధానాలు:-** ఈ వ్యాధి సోకినట్లయితే చికిత్సకు మూడు విధాలు పద్దతులుగా అందిస్తున్నట్లు టిబి యూనిట్ సూపర్‌వైజర్లు యాగంటి రెడ్డి తెలిపారు. దీనికి ఆరు నెలల కాల వ్యవది ఉంటుంది. ఇందులో తొలి రెండు నెలలు (ఇంటెన్సివ్ ఫేజ్) కాలంలో రెండు రకాల మందులను ఇస్తారు. అనంతరం మరోసారి వ్యాది నిర్ధారణ పరీక్షలు నిర్వహించి నాలుగు నెలల(కంటిన్యూస్ ఫేజ్) పాటు మందులు ఇస్తారు. వ్యాది సోకిన వ్యక్తి గుర్తించకుండా ఉంటే అతడికి డిఎస్ సీజ్ చికిత్స విదానాన్ని అనుసరిస్తారు. దీని కాల వ్యవది 8 నుంచి 9 నెలలు ఉంటుంది. ఇందులో తొలి మూడు నెలలు కాలంలో నాలుగు రకాల మందులు, ఒక ఇంజక్షన్‌ను తగు మోతాదులో అందిస్తారు. అప్పటికీ వ్యాది అదుపులోకి రాకపోతే మరో ఐదు నుంచి ఆరు నెలల వరకు నాలుగు రకాల మందులను అందిస్తారు. పై రెండు పద్దతుల్లో టిబి తగ్గని రోగులకు డిఆర్ టిబి చికిత్సను అందిస్తారు. దీని కాల వ్యవది 18 నెలలు. మొదటి 9 నెలల వరకు ఆరు రకాల మందులను తగు మోతాదులో అందిస్తారు. అనంతరం 9 నెలలు వరకు ఐదు రకాల మందులను అందిస్తారు. ప్రభుత్వం ఎండిఏ ద్వారా ఈ వ్యాధి నివారణకు సంబందించిన మందులకు సుమారు రూ.4 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఖర్చు పెట్టేందుకు సిద్దంగా ఉందని టిబి వైద్యులు తెలుపుతున్నారు..

పరిశుభ్రతతో పాటు పోషకాహారం తీసుకోవాలి: యాగంటిరెడ్డి, సీనియర్ టిబి ల్యాబ్ సూపర్‌వైజర్,

క్షయ వ్యాది సోకిన వారు సిగరెట్, మద్యం లాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి.. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయరాదు.. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటికి చేతి రుమాలు అడ్డంగా పెట్టుకోవాలి.. పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పోషకాహారం తీసుకోవడంతో పాటు వంటగది పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి.. అంతేకాకుండా ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచుకోవాలి.. నిరంతరం ప్రత్యక్ష పర్యవేక్షణ స్వల్ప కాలిక పరీక్ష (డాట్) పద్దతిలో మందులను తీసుకోవాలి.. మల్టిడ్రగ్ రెసిస్టెన్స్ ట్యూబర్ క్యూలోసిస్(యండిఆర్) టిబి వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు అలాగే రూ.2లక్షల ఖరీదైన మందులు రెండు సంవత్సరాల వరకు ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందిస్తున్నట్లు వారు తెలిపారు. దీనిని ప్రతి వారు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది..ఏది ఏమైనా క్షయవ్యాధి వచ్చిన తరువాత బాధ పడేకంటే రాకుండా జాగ్రత్త పడడమే ముఖ్యం.. ఈ విషయాన్ని అందరికి తెలిసేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది..

## అల్లా అందరికి మంచిచేయాలి



**నంద్యాల క్రైం, మార్చి 23, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్‌మాసం పురస్కరించుకొని పట్టణంలో అల్వార్ ఖాన్ ఈద్గా మసీదులో శనివారం ముస్లీం సోదరులతో ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అందరు సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతుని కోరారు. ముందుగా మసీదుపెద్దలు సన్మానించి ఆశీర్వాదించారు. ఈకార్యక్రమంలో వైసీపీ వార్డు ఇంచార్జీ కిరణ్, ముస్లీం మత పెద్దలు, ము

## ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా
## నాలుగోసారి బాలనాగిరెడ్డిని గెలిపించుకుందాం

**కౌతాళంరూరల్, మార్చి23, ప్రభాతవార్త;** వచ్చే సార్వత్రిక ఎన్నికలకు మేమంతా సిద్ధంగా ఉన్నామని, ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా నాలుగోసారి బాలనాగిరెడ్డిని గెలిపించుకుందామని వైసీపీ మండల యువ నాయకుడు గురునాథ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన బాపురం గ్రామంలో సచివాలయ కన్వీనర్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన మేమంతా సిద్ధం అనే నినాదాన్ని బాపురం, దొమ్మలదిన్నె, వీరలదిన్నె, వైసీపీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరిస్తూ మరొకసారి ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లకు, వార్డు మెంబర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నర్సిరెడ్డి, రాఘవరెడ్డి, కుమార్‌గౌడ్, బసవరాజుగౌడ్, ఉప సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీటీసీ జైపాల్, దశరథరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉమేష్‌స్వామి, గిరిస్వామి, వీరలదిన్నె మౌలా, నాగన్నగౌడ్, వడ్ల వీరేష్ ఆచారి, నాగప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

**కౌతాళంరూరల్, మార్చి23, ప్రభాతవార్త;** బ్రిటీష్ వారిపై పోరాటం చేసిన గొప్ప నాయకుడు భగత్‌సింగ్ అని, ఆయన ఆశయ సాధనకై ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కె.మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రమైన కౌతాళంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోపాల్గొని దేశం కోసం, ప్రజల కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టిన నాయకుడు భగత్‌సింగ్ అని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబానికి ఎక్కి నాయకుడు అని, ఈ దేశనికి బ్రిటీష్ వాళ్ల నుంచి విముక్తి కలిగించడంలో ప్రాణత్యాగానికి సిద్ధమయ్యాడని చెప్పారు. ఆయన ఆశయ సాధనకై ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మేలిగిరి ఈరన్న, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరేష్, పులిగయ్య, రామలింగ, సత్యప్ప, శంకర్, కేవీపీఎస్ నాయకులు బసవ, ఆదాం, తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

**కోడుమూరు, మార్చి 23, ప్రభాతవార్త :** త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకునే రైతాంగానికి విత్తన డీలర్లు అంతా నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆయన మండల కేంద్రమైన కోడుమూరులోని పలు సీడ్స్, పెస్టిసైడ్స్, ఎరువుల డీలర్ల దుఖాణాలను తనిఖీ చేశారు. స్థానిక ఉరుకుంద ట్రేడర్స్ రసాయనిక ఎరువుల దుఖాణాన్ని పరిశీలించి అక్కడ ఐదు రకాల రసాయన ఎరువులను నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు తాడేపల్లి గూడెంకు శ్యాంపుల్స్‌ను పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎక్కడైన నాసిరకం విత్తనాలను, డేట్ అయిపోయిన ఎరువులను విక్రయిస్తే చర్యలు ఉంటాయన్నారు. అంతే గాక రైతులకు తప్పని సరిగా రషీదులు ఇవ్వాలని, ప్రతి దుఖాణాల దగ్గర నిర్ణయించిన ధరల పట్టిక ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం
## ప్రాణత్యాగాలు చేసిన మహనీయులు

**కర్నూలు విద్య, మార్చి 23, ప్రభాతవార్త:** ఆనాటి కాలంలో దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అనేక పోరాటా లు చేసి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉరికంబాన్ని ముద్దాడిన మహనీయులు భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖదేవ్‌లు. అలాంటి త్యాగధనులను విద్యార్థులు, యవత ఆదర్శంగా తీసుకొని ఈదేశ నిర్మాణం కోసం పాటుపడాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్ పిలుపునిచ్చారు. అనంతరం భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సభలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ 1931లో బ్రిటిష్ వారు ఉద్యమాలను అణచివేయడానికి చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో పొగ బాంబులు వేసి నిరసన చేసేందుకు గాను బ్రిటిష్ వారు ఈముగ్గురికి ఉరిశిక్షను విధించారు. ఈఉరిశిక్షన లెక్కచేయకుండా దేశస్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ముద్దాడి ప్రాణాలు అర్పించిన మహాయోధులను గుర్తుచేసుకుంటూ వారి త్యాగాలను మరవకూడదన్నారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు, రాజు, చిన్న, రంగస్వామి, నితిన్, మురళి, ఆశోక్, విజయ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌కు ఘన నివాళి
## అర్పించిన విద్యార్థి యువజన కర్షక సంఘాలు

**బేతంచెర్ల, మార్చి 23, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య సమరంలో అమరులైన సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా శనివారం ఏపీ రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎఐవైఎఫ్ నాయకులు వారి వారి కార్యాలయాల్లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మధుశేఖర్‌లు మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖ్‌దేవ్‌ల పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని యువత దేశాన్ని పట్టిపీడిస్తున్న సంఘ దురాచారాలను, సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలన్నారు. అలాగే బేతంచెర్ల పట్టణంలో భగత్‌సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అయా కార్యక్రమాల్లో ఉదయ్, మాదన్న, రవికుమార్, శివ, రాజేష్, మధుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**ఆలూరు, మార్చి 23, ప్రభాతవార్త :** అన్ని రాజకీయ పార్టీలు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఏపియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్ కుమార్, చంద్రబాబు, తాలుక ప్రధాన కార్యదర్శి సూరి, ఏపిడబ్ల్యూజె నాయకులు 99టివి నాగరాజు, అంజి, కిరణ్, ఆనంద్, రామ్మోహన్‌లు అన్నారు. శనివారం ప్రముఖ జర్నలిస్టు, స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ షహీద్ భగత్‌సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ ఐజేయు పిలుపుమేరకు జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినంను పురస్కరించుకుని ఏపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను అన్ని పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని, జర్నలిస్టులపై దాడులు జరుగకుండ ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అలాగే మీడియా కమీషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వెజ్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వీరేష్, యశ్వంత్‌కుమార్, డేనియల్, గోపాల్ పాల్గొన్నారు.

## ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వబడును

**మద్దికెర, మార్చి 23, ప్రభాతవార్త :** మద్దికెర ఆపద్బాంధవ సేవాసమితి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వబడునని చొక్కా సునీల్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి గుంతకల్ పట్టణంలోని శ్రీసాయి ఉమెన్స్ డిగ్రీ కళాశాల నందు మద్దికెర మరియు పరిసర ప్రాంతాల విద్యార్థిని, విద్యార్థులకు 45రోజుల పాటు ఉచిత ఎంసెట్ కోచింగ్, ఫ్రీ మెటీరియల్ అందచేస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆపద్బాంధవ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చొక్కా సునీల్ కుమార్, కార్యదర్శి కడవల రవికుమార్‌లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు 9100024459ను సంప్రదించాలన్నారు.

## మండలంలోని ప్రత్యేక బలగాల కవాతు

**మాధవరం(మంత్రాలయం), మార్చి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం, బూదూరు, మంత్రాలయం గ్రామాల్లో శనివారం ప్రత్యేక పోలీసు బలగాలు ఎస్ఐలు గోపినాథ్, కృష ్ణమూర్తి ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ముఖ్యంగా మాధవరం గ్రామంలో ఆదోని రోడ్డునుండి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వరకుఈ కవాతు నిర్వహించారు.

## ఏపీ మోడల్ జూనియర్ ఇంటర్
## కళాశాల ప్రవేశకోసం దరఖాస్తులకు ఆహ్వానం

**గోనెగండ్ల మార్చి 23 ప్రభాతవార్త :** ఏపీ మోడల్ జూనియర్ ఇంటర్ కళాశాలలో మొదటి సంవత్సరం అడ్మిషన్ 2024-25 విద్యా సంవత్సరంకు ధరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ షాహీన్ పర్వీన్ తెలిపారు. మండలాలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28 నుంచి మే నెల 22 వరకు ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.200 మరియు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150 దరఖాస్తు రుసుము చెల్లించాలని తెలిపారు. రుసుము చెల్లించిన ఆనంతరం విద్యార్థికి కేటాయించిన జనరల్ నెంబరు ఆధారంగా వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్కులు మెరిట్ రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ప్రవేశం కల్పిస్తారని పెర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఏఈసీ, సీఈసీ కోర్సులలో ప్రవేశం కల్పిచడంతో పాటు ఆంగ్లమాధ్యమంలో ఉచితంగా విద్యబోధన అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## పేపర్లు దిద్దే కార్యక్రమంపై
## ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వండి



**నంద్యాల విద్య, మార్చి 23, ప్రభాతవార్త:** పదవ తరగతి జవాబు పత్రాలు దిద్దే కార్యక్రమానికి దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న మరియు 60 సంవత ్సరాల వయసుపైబడిన ఉపాధ్యాయులకు మూల్యాంకణం విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఫ్యాప్టో జిల్లా సెక్రెటరీ సుబ్బన్న, నగరి శ్రీనివాసులు, వెంకటేశ్వర్‌రెడ్డి, అజాంబేగ్, మౌలాలి, శివయ్య, చంద్రశేఖర్, పుల్లయ్యల అధ్వర్యంలో డిఈఓను కలిసి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులకు, విద్యాశాఖాధికారులకు ప్రభుతా ్వనికి అనుసంధానకర్తలుగా ఉండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో అధ్వర ్యంలో పోరాటం చేస్తున్నామనా ్నరు. విద్యాశాఖమంత్రి, విద్యాశాఖ కార్యదర్శితో కూడ మా రాష్ట్ర నాయకులు సంప్రదింపులు జరుపుతున్నారని పేర్కొన్నారు. పదవతరగతి మూల్యాంకణ సమయంలో ఉపాధ్యాయ సంఘాలతో ఒక సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం అనవాయితీగా ఎప్పటి నుంచో వస్తుంది అందుకు విరుద్ధంగా సమావేశం ఏర్పాటు చేయకపోగా ఇష్టారాజ్యంగా పేపర్లు దిద్దే కార్య క్రమం నెత్తినరుద్దడం సరికాదన్నారు. సమస్యలను పట్టించుకోకుండా అధికారులు న్యూసెన్స్‌గా భావిం చడం సరికాదని ఆరోపించారు. వీరికి విధుల నుంచి మినహాయింపు ఇవ్వకపోతే మూల్యాంకనం కేంద్రం వద్ద నిరసన కార్యక్రమంచేపడతామని హెచ్చరించారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను అన్ని రంగాల్లో రాణించాలి



**కొత్తపల్లి, మార్చి23, ప్రభాతవార్త :** ఆడపిల్లలను అన్ని రంగాల్లో రాణించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు. ఆమె శనివారం మండలంలోని ఎదురుపాడు, కొక్కెరంచ గ్రామాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను బాగా చదివించి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తల్లిదండ్రులు లింగవివక్షత లేకుండా చుసుకోవాలని, బాలికలు రక్తహీనత బారిన పడకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ర్యాలి నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో ఎంపీయుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచారి, శోభన్ కుమార్, మహిళ పోలీస్ మౌనిక, అంగన్వాడి కార్యకర్తలు పద్మావతి, ప్రసన్నకుమారి, లైసెమ్మ, సాములమ్మ, రుక్మిణమ్మ, వెంకటలక్ష్మి, సిహెచ్‌ఓ దేవిక ఆశా కార్యకర ్తలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 81కుటుంబాలు వైసిపిలోకి చేరిక..



**ఎమ్మిగనూరు ,మార్చి 23 ప్రభాతవార్త:** నందవరం మండలం నాగలదిన్నె గ్రామానికి చెందిన 81 కుటుంబాలు శనివారం ఎమ్మిగనూరు వైసిపి పార్టీ కార్యాలయం శిల్పా ఎస్టేట్ నందు వైసిపి ఎమ్మిగనూరు నియోజక వర్గ అభ్యర్ధి బుట్టా రేణుక సమక్షంలో వైసిపిలో చేరారు. బిజెపి నాయకులు మాల రుద్రయ్య, జీవరత్నం, అంజి, రంజిత్ కుమార్, ఈరన్న, ప్రవీణ్ కుమాలతో పాటు 81 కుటుంబాల కార్యకర్తలకు బుట్టా రేణుక, బుట్టా ప్రతుల్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తిమ్మప్ప, ఎంపిటిసి అథంఉల్లా, మాజీ సర్పంచ్ ప్రభాకర్, శరత్ కుమార్, లింగమూర్తి, బొంబాయి రాజు, వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## జనసేన క్రియాశీలక కార్యకర్తకు ఆర్థిక సహాయం
## అందించి దాతృత్వాన్ని చాటుకున్న కాటసాని ఓబుళరెడ్డి



**బనగానపల్లె, మార్చి23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఈద్గానగర్ కాలనీకి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త రామగురవయ్య ఆచారి ఈనెల 21వ తేదిన నంద్యాల నుంచి బనగానపల్లెకు తిరుగు ప్రయాణంలో మిట్నాల వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలై చికిత్స పొందడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి రామగురవయ్య ఆచారి స్వగృహానికి వెళ్లి అతన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి అతనికి రూ.15వేలు ఆర్ధిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్, బూత్ కమిటీ కన్వీనర్లు గౌండా మహబూబ్‌బాషా, గౌండా కంబగిరి, అత్తార్ అఖిల్ ఉసేన్, అఖండ గోపి, సుంకన్న తదిదతరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త తల్లి మృతికి
## సంతాపం తెలిపిన కాటసాని ఓబుళరెడ్డి

**బనగానపల్లె, మార్చి23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేట కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రోషన్ జమీర్ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి రోషన్ జమీర్‌ను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ రోషన్ జమీర్ కుటుంబానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్, సునార్ ఆసిఫ్, సెక్రటరీ ఖాజామొహిద్దీన్, అత్తార్ అఖిల్ ఉసేన్, జాఫర్, తాహేద్, పక్కీర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నిష్పక్షపాతంగా
## ఉండాలి-పత్తికొండ ఆర్డీఓ ఎన్.రామలక్ష్మీ



**వెల్దుర్తి, మార్చి23, ప్రభాతవార్త :** దేశంలో లోకసభతో పాటు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్రమంతా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని పత్తికొండ ఆర్డీఓ, ఓటర్ల నమోదు అధికారి ఎన్.రామలక్ష్మీ తెలిపారు. మండల కేంద్రమైన వెల్దుర్తికి నీ ఓటు నీ భవిష్యత్తు కార్యక్రమానికి వచ్చిన ఆమె తహశీల్దార్ కార్యాలయంలో శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నిష్పక్షపాతంగా వ్యవహారిం చాలన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రచారంలో పాల్గొనే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. వాహనాలకు, మైక్ పర్మిషన్‌ను రెవెన్యూ, పోలీస్ వారితో అనుమతులు తీసుకోవాలన్నారు. ఏ రాజకీయపార్టీకి, అభ్యర్థికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే సందేహాలు ఆరోపణలకు ఆస్కారం లేకుండా ప్రవర్తించాలని ఆమె ఉద్యోగులకు సూచించారు. ఇంకా తమకు కొన్ని ఫిర్యాదులు అందుతున్నాయని వాటిని విచారించి తగు చర్యలు తీసుకుంటామన్నారు .ఓటర్లు నిర్భయంగా వారు ఓటు వేసుకునేందుకు అన్ని ఏర్పాటు చేశామన్నారు. వెల్దుర్తి మండలంలో సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్‌లు 14 ఉన్నాయని వాటిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్లకు ఏమైనా సమస్యలు ఉంటే 1950 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు. ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొంటే విధుల నుంచి తొలగిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ అనంతఆచారి, డిటి ధనుంజయరెడ్డి, ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో కొనసాగుతున్న వలసల పరంపర

- ఎస్సీ కాలనీకి చెందిన

50 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరిక



**బనగానపల్లె,మార్చి23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డిల ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైసీపీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో కొక్కెళ్ల సుబ్రహ్మణ్యం,రెడ్డిపోగుల పక్కీరయ్య,కొక్కెళ్ల నాగరాజు,కొక్కెళ్ల రాజు,కొక్కెళ్ల భాస్కర్,కొక్కెళ్ల సుబ్బరాయుడు,ధరూరి సంజన్న,ధరూరి అనిల్,చిన్నతాలుకా నాగరాజు,కొక్కెళ్ల మురళీ,కొక్కెళ్ల అబ్దుల్,కొక్కెళ్ల వెంకటేశ్వర్లు,పల్లె మద్దయ్య,పల్లె శేషమ్మ,పల్లె భాగ్యమ్మ,పల్లె తిరుపాలు,తప్పెట రాజు,తప్పెట నాని,రషీద్ బాషా,మహేంద్రలతోపాటు మరో 30 కుటుంబాలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులాలకు,మతాలకు,పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని గుర్తు చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే నాయకుల వద్దకు వెళ్లే ప్రభుత్వం కావాలా లేక అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించే ప్రభుత్వం కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు.మంచి చేసే ప్రభుత్వానికే ఓటువేసి వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మే 13న జరగబోయే పోలింగ్‌లో బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గట్టు రమేష్,పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి,కోనేటి దుర్గా,అత్తార్ అఖిల్ ఉసేన్,రసూల్,కరీం,పక్కీరా,కాటసాని ఓబుళరెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నంద్యాల తెలుగు దేశంలో ఏమి జరుగుతోంది?

: ఇద్దరిని కలిపి కూడా ఎడమొఖం, పేడమొఖమేనటా?

: అభ్యర్థిని ప్రకటించిన కూడా అదిష్టానము సర్వే ఎందుకు?

: అభ్యర్థి రాష్ట్ర వర్కుషాపు పాల్గొన్న ఈ ఒకటి, రెండు నొక్కుడులు దేనికో?



ఇద్దరి కలిసి నారా లోకేష్(ఫైలు)

**నంద్యాల, మార్చి 23,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికల కోడ్ ప్రకటించిన అలాగే నోటిఫికేషన్ దగ్గరలో ఉన్న సమయంలో తెలుగు దేశం పార్టి అభ్యర్థిపై సర్వే చేయడము ఏమిటిని జనము చెవులు కోరుకుంటున్నారు.ఇక్కడ ఇద్దరిన కలిపిన ఎవరికి వరాఉ ఎడ,పెడ మోఖాలు ఉంటున్నారనే వాదనలు వస్తున్న నేపద్యములో అలాగే శనివారము నపోటీ చేస్తున్న అభ్యర్థులతో వర్కుషాపు చేపట్టిన కూడా ఇంకాఈ సర్వే దేనికి సంతకేతమంటు ఓటర్లు అనుకుంటున్నారు. అసలు నంద్యాల తెలుగు దేశలో ఏమి జరుగుతోంది? 2019 ఎన్నికల్మోలపోటీ చేసిన భూమా బ్రహ్మనందరెడ్డి గత ఎన్నికల అపజయము పాలు అయ్యారు. అనంతరము అయనే ఇంచార్జిగా కొనసాగుతు అటుపోట్లను ఎదురొక్కన్నారు. ఇలాంటి తరుణంలో 2024 ఎన్నికల వాతావరణము మొదలు కావడముతో నంద్యాల పార్టి ఇంచార్జి బాద్యతులు మాజీ మంత్రి ఫరూక్ అప్ప గించారు.దీనితో భూమా అవక పూనగా అయనకు పార్టి అద్యక్షులు సర్ది చెప్పారు. అయితే టికెట్టు కేటాయింపు వరకు కాస్త సమన్వయ ం పాటించారు అదికూడాజరిగి పోయే దీనితో పార్టి సూచనలు మేరకు భూమా మిన్నకున్నారు. ఇలాంటి తరుణంలో ఇద్దరిని ఒకటి చేయడానికి పార్టి జాతీయ ప్రదాన కార్యదర్శి వారిని పిలిపించుకుని ఏమి చెప్పాడో తెలియదు కాని ఇద్దరి మద్యన అయన నిలుచుకుని పోటో దిగారు. అనంతరము రెండు మూడుసార్లు కలిసి నట్లు కలిపించారు కాని ఇద్దరు కలిసి ప్రచారము చేయ్యలేదనే వాదనలు ఉన్నాయి.ఇలాంటి తరుణంలో ఇటీవల రెండు రోజుల నుండి నంద్యాల తెలుగు దేశం పార్టి అదిష్టానము రీ సర్వే చేస్తున్నట్లు సమాచారము. ఇక్కడి ఓటర్ల మనోగము తెలుసు కోవాలని సర్వే చేపట్టింది. అదికాక సాక్షత్తు ఫరూక్ ఆఫీసులో కూర్చొని ఈయనైతే ఒకటి కొక్కండి, అయనైతే రెండు నొక్కండింటు పోన్‌లు చేస్తుంటే జనము అవాక్కు అవుతున్నారు.అందుకే అభ్యర్థిని ప్రకటించారు చివరకు అభ్యర్థి రాష్ట్ర వర్కుషాపు సమీక్షలో కూడాపాల్గొన్నారు. మరీ ఈ ఒకటి,రెండు నొక్కుడులు ఏమిటనే జనము ప్రశ్నిస్తున్నారు.

# రోజు రోజుకు తేదేపాలోకి పెరుగుతున్న వలసలు



**బనగానవల్లెరూరల్, మార్చి23,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు తేదేపా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి నాయకత్వానికి మద్దతుగా వైకాపా నుండి భారీగా వలసలు షూరు అయ్యాయి. తాజాగా బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామం నుంచి వైకాపా పార్టీకి ఊహించని షాక్ తగిలింది.ఈ మేరకు వైకాపా కీలక నేతలు,కార్యకర్తలు డీలర్ శివశంకర్‌రెడ్డి, పాపసాని కమలాకర్‌రెడ్డి,బాలమ్మగారి గొర్రెడ్డి, దేరెడ్డి నాగిరెడ్డి,శివ అక్కగారి సుధాకర్‌రెడ్డి, ముక్కమల్ల శివ,గోపిశెట్టి గోరంట్ల,చాకలి సాల ప్ప,ఎర్రపుగారి మద్దిలేటి అవుకు,ఉసేన్‌బాషా, సయ్యద్‌షా,మహబూబ్ వలి,నాగపుల్లయ్య, సన్నంపాటి ఓబులేసు,చింతకురుసు సుబ్బరా యుడు,దొడ్ల భాగ్యవంతుడు,అమడాల జనా ర్ధన్,తాటికాయల తిరుపాల్,తాటికాయల మధు,తాటికాయల భాస్కర్,తాటికాయల సుధాకర్,కొక్కల కుళాయి,కొక్కల హనుమం తు,కొక్కల దశరథి,తిక్కోళ్ల రాముడు,లక్ష్మయ్య ,భాస్కర్,బరుగోళ్ల రవి,రామకృష్ణ,కొమ్ముళ్ల బలరాముడు,రాజక్క,ముద్దరం రామాంజనే యులు,సంజీవ,కైప సుబ్బరాయు డు,ముత్త వరం నాగరాజు,సంజన్న,ముత్తారం పెద్ద నాగేంద్ర,వెంకటేశ్వర్లు,తాటికాయల మధు తదితర 200 కుటుంబాలు బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపాను వీడి స్వచ్ఛందంగా తేదేపాలో చేరారు.ఈ మేరకు పార్టీలో చేరిన నాయకులకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తానే స్వ యంగా తేదేపా కండువాకప్పి పార్టీలోకి సాద రంగా ఆహ్వానించారు.అలాగే పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి సముచితస్థానం కల్పిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా తేదేపాలో చేరిన నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె నియో జకవర్గం అభివృద్ధి చెందాలంటే అదిఒక బీసీ జనార్ధన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని నమ్మి వైకాపాను వీడి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో తేదేపాలో చేరడం జరిగిందన్నారు.అదే విధంగా రానున్న సార్వత్రి క ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబా బు నాయుడును,బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డిని గెలిపించుకోవ డమే ధ్యేయంగా పనిచేస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన ఊరు యనకండ్ల గ్రామమని అలాగే 2014లో తాను ఎమ్మెల్యేగా గెలిచాక యనకండ్ల గ్రామా న్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.అలాగే ఐదు సంవత్సరాల వైకాపా అరాచక పాలనలో నియోజకవర్గంలోని పలు గ్రామాలల్లో అభి వృద్ధి జరగకపోగా వెనక్కుపోయిందని ఆయన ఆరోపించారు.2024లో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత యనకండ్ల గ్రామాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్ది తనకు జన్మనిచ్చిన ఊరి రుణాన్ని తీర్చుకుంటానన్నారు.అదే విధంగా తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయు డుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి సాధ్యమవ్వడం తోపాటు రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఆయన తెలియజేశారు.కావునా మనమందరం కలిసికట్టుగా కృషిచేసి నారా చంద్రబాబునాయు డును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అంతేకాకుండా పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి ఏ కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని ప్రతిఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు,కార్యకర్తలు, బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే సిఎం జగన్ లక్ష్యం

:- ఆలూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ బి విరుపాక్షి



**హొళగుంద, మార్చి 23,ప్రభాతవార్త :** నిరు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే సిఎం జగన్‌మోహ న్‌రె డ్డి లక్ష్యమని ఆలూరు నియోజ కవర్గ వైకాపా ఇంచార్జ్ బి విరుపాక్షి అ న్నారు. శనివారం మండల ప రిధిలోని సులువాయి,ముగమాను గుంది. ముద్దటమాగి, సమ్మతగేరి గ్రామాల్లో వైకాపా నాయకులతో కలిసి విరుపాక్షి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు,సర్పంచ్‌లు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్థమయ్యేలా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే సాధ్యమైందన్నారు. ప్రజలను మోసం చేయడం కోసం మోసగాళ్లు వచ్చే సమయం దగ్గరపడిందని వారి మాటలు నమ్మొద్దని ప్రజలకు వివరించారు. సిఎం జగన్ తనను నమ్మి ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభర్థిగా బరిలో నిలిపారని నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయితే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు,డ్రైనేజీ, సిసిరోడ్లుపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నియోజకవర్గంలో కొన్నేళ్ల నుండి పెత్తందారుల పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. బడుగు,బలహీన వర్గాల వారు అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్య మన్నారు. తను సామాన్య మద్య తరగతి రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి అని అన్నారు. కావున ప్రజలు ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈసా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,విరుపాక్షి సోదరుడు శ్రీరాములు ,సులువాయి సర్పంచ్ హుసేనప్ప,మౌలాలి,వన్నూరుసాబ్,వీరేష్‌స్వామి,ముద్దటమాగి గాదిలింగ, వెంకటేష్,రాఘవేంద్ర, గోవిందరెడ్డి,శ్రీరామరెడ్డి,ఇమామ్,ఎస్‌కె గిరి,దర్గప్ప,ఎంపిటిసిలు మల్లయ్య, జేసిఎస్ మండల కన్వీనర్ మల్లికార్జున,వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## మిగిలివున్న ఖాళీలకు ధరఖాస్తు చేసుకోండి..

**పత్తికొండ,మార్చి 23,ప్రభాతవార్త :** 2024-25విద్యాసంవత్సరమునకు ఆం.ప్ర గురుకుల 38సాధారణ పాఠశాలలలో 5వ తరగతి,6,7,8వ తరగతులలో మిగిలివున్న ఖాళీల ప్రవేశానికి ఏపిఆర్ఎస్ సెట్-2024 మరియు 7 జూనియర్ కళాశాలలు,1-డిగ్రీ కళాశాల(బాలురు),నాగార్జున సాగర్‌లో మొదటి సంవత్సరంలో ప్రవేశములకై ఏపిఆర్‌జెఎస్ అండ్ డిసి సెట్-2024 నోటిఫికేషన్ ఈ నెల 1-3-2024న విడులైందని ప్రవేశ పరీక్షకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆం.ప్ర గురుకుల పాఠశాల బాలుర ప్రిన్సిపల్ ఓఎన్ శ్రీనివాసరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపిఆర్ఎస్ సెట్ 25-4-2024న ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు ఏపిఆర్‌జెసి డిసి సెట్ 25-4-2024న మద్యాహ్నం 2.30గంటల నుండి 5గంటల వరకు 26జిల్లాల్లోని కేంద్రాలలో నిర్వహించబడునని తెలిపారు.

## కంప్యూటర్ సైన్స్‌తో.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు



ఫోటో 23, ఎన్‌డిఎలల్ 3 జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విద్యావేత్తలు

**నంద్యాల విద్య, మార్చి 23, ప్రభాతవార్త:** మారుతున్న విద్యావ్యవస్థకనుగుణంగా విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ పరిజ్ఞానంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం కళాశాలలో జాతీయస్థాయి ఐటి సైన్స్ డే సెమినార్‌ను నిర్వహించారు.విద్యుత్ ఏఈ రమణారెడ్డి, డైరెక్టరు హేమంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్బయ్యలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ విభాగం నందు అసక్తి చూపుతున్నారని దానికనుగుణంగా విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన జరగడం హార్షించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం డిగ్రీ విద్యావ్యవస్థను కంప్యూటర్ సైన్స్ విభాగం నందు విద్యార్థులకు అమితమైనటువంటి అవకాశాలు ఉన్నాయని మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా ప్రస్తుత కాలంలో ప్రతి విషయానికి కంప్యూటర్ ముఖ్యమైందని పేర్కొన్నారు. అద్భుతమైన పరిజ్ఞానం ఉన్న కంప్యూటర్ విభాగం నేడు ప్రపంచ గమనాన్నే మారుస్తుందన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగం నందు జరుగుతున్న మార్పులపై దృష్టిసారించి ప్రతే ్యక కార్యక్రమాలు ద్వారా జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసపత్రంతో పాటు మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.యువిఎస్ కుమార్, వెంకటరావు, చంద్రశేఖర్‌రెడ్డి, సంపత్‌కుమార్, రంగనాథ్, ప్రత్యుష, రాజ్యలక్ష్మీ, దివ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దళిత ద్రోహి

-టిడిపి యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ



**బేతంచెర్ల, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నా ఎస్సీ, నా ఎస్టీలు, నా బిసిలు, నా మైనార్టీలు అంటూనే దళితులపై నిత్యం దాడులు చేస్తు మృతదేహాలను డోర్ డెలివరీ చేసిన దళిత ద్రోహి అని టిడిపి యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ, కోట్ల గిరిధర్‌రెడ్డిలు అన్నారు. శనివారం పట్టణంలోని 8వ వార్డు దుర్గాపేట నందు టిడిపి పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీ, మండల కన్వీనర్ యల్లా నాగయ్యలతో కలిసి అయా వార్డుల్లో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక రకాల అరాచక పాలన కొనసాగుతూ వచ్చిందన్నారు. ఇందులో భాగంగా పలువురు దళితులపై దాడిచేసి ఏకంగా హత్యచేసి డోర్ డెలివరీ చేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అలాగే టిడిపి హయాంలో దళితుల కోసం అమలుచేసిన 27 పథకాలను తొలగించి దళిత ద్రోహిగా జగన్‌మోహన్‌రెడ్డి మిగిలిపో యారన్నారు. ఇలాంటి వ్యక్తి ఎన్నికల దగ్గరపడుతున్నాయన్న ఉద్దేశ్యంతో నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసిలు, నా మైనార్టీలు అంటూ ముసలీకన్నీరు కార్చేందుకు ముందుకు వస్తున్నారని ఓటుతో బుద్దిచెప్పాలని వారు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో డోన్ నుండి టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అయా కార్యక్రమాల్లో పోలూరు రాఘవరెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి, తిరుమలచౌదరి, సుబాన్, మోహన్‌గౌడ్, కౌన్సిలర్ రామాంజనేయులు, పి వెంకటేశ్వర్లు, జాకీరుల్లా బేగ్, జి శివ, రామవరం శివ, బుగ్గన మాధవిరెడ్డి, సుమంత్ అధిక సంఖ్యలో నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

## శ్రీమఠానికి రూ.10 లక్షలు విరాళం



**మంత్రాలయం,మార్చి 23,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీమఠానికి బెంగళూరు భక్తురాలు రూ.10 లక్షలు విరాళం ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు కర్ణాటక రాష్ట్ర రాజధాని నగ రమైన బెంగళూరు పట్టణానికి చెందిన జలజాక్షి అనే భక్తురాలు శ్రీ మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదానానికి ఈ విరా ళం అందజేసినట్లు మేనేజర్ తెలియజేశారు.సదరు చెక్కును భక్తుల రాలి కుటుంబ సభ్యులు మేనేజర్‌కు అందజేశారు.వీరిని శ్రీమఠం పీఠాధి పతి ఫల,పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## రెండో రోజూ కొనసాగిన నామినేషన్ల దాఖలు



**ఆదోనిలీగల్, మార్చి23, ప్రభాతవార్త;** ఆదోని బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. రెండోరోజూ శనివారం కూడా నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో ప్రెసిడెంట్ పదవి కోసం ప్రస్తుత అధ్యక్షురాలు అనితాభాయి, సుందర్‌సింగ్, నామినేషన్‌లు వేయగా, వైస్ ప్రెసిడెంట్ పదవికి తాయన్న, జనార్ధన్, జనరల్ సెక్రటరీ పదవి కోసం సురేష్‌కుమార్, లోకేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీ కోసం ఎస్.వి.మల్లికార్జున, కోశాధికారిగా ఏఎండీ లతీఫ్‌అహ్మద్, అబ్దుల్‌రహీం అన్సారీ, స్పోర్ట్స్ సెక్రటరీకి ఖలందర్‌బాషా నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాదులు శ్రీరాములు, రామలింగ తెలిపారు. లైబ్రేరియన్, లేడీ రెప్రెజెంటేటివ్ పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదన్నారు. ఈనెల 27వ తేదీన ఉదయం 9;30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నిక ఉంటుందని, అదేరోజు సాయంత్రం 4 గంటలకు కౌంటింగ్ ఉంటుందని వారు చెప్పారు.

## టీడీపీ మ్యానిఫెస్టోను ప్రతి పౌరుడికి తెలియజేయండి

**నందికొట్కూరుటౌన్, మార్చి 23, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోను తెదేపా నాయ కులు, కార్యకర్తలు ప్రతి పౌరుడికి తెలియజేయా లని తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలోని తన స్వగృహంలో కొత్తపల్లె మండలం ఎర్రమఠం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఎర్రమఠంకు చెందిన వైసీపీ నాయకులు చంద్ర మౌళీశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డిలతో పాటు పలువురు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె మండల కన్వీనర్ నారపురెడ్డి, నాయ కులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, గిరీశ్వరరెడ్డి, రామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, లింగన్న, శ్రీనివాసు లు, బాబూసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామికి 500గ్రాములు వెండి పాదాలు సమర్పణ



**మద్దికెర,మార్చి 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామం నందు వెలసిన శ్రీ రంగనాథస్వామి దేవాలయానికి భక్తుడు శేషం రంగన్న స్వామి వారికి 500గ్రాముల వెండి పాదాలు సమర్పించారు. కోరిన కోరికలు తీరే చ్చ దేవుడు రంగనాథుడు ఆయన దీవెనలతోనే సంతో షంగా జీవిస్తున్నామని తెలిపారు. దాత కుటుంబ సభ్యులు,ఆలయ కమిటీ చైర్మన్ దస్తగిరి గౌడ్, రాఘవేంద్ర,ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు గ్రీన్‌క్లాత్ విరాళం



**కర్నూలు అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్య శాలకు లియో టెక్ లినెన్ అండ్ లాండ్రి సర్వీసెస్ శ్రీనివాసరెడ్డి జిజిహెచ్ కర్నూలుకు గ్వాలియర్ కంపెనీకి చెందిన మంచి నాణ్యత కలిగిన 1000 మీటర్ల గ్రీన్ క్లాత్‌ను విరాళంగా అందించారని ఇంచార్జీ సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. లియోటెక్ లినెన్ అండ లాండ్రి సర్వీసెస్ శ్రీనివాసరెడ్డికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ఆర్ ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, ఆర్ఎంఓ వెంకట రమణ, లాండ్రీ సర్వీసెస్ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ వెంకటతులశమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ జి-2 నాగమణి, సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతకు తిలోధాకాలిస్తున్న రోడ్డు గోడ సైడవాల్స్..?

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23,ప్రభాతవార్త :** రహదారి మలుపులకు సైడ్ గోడ వాల్స్ నూతనంగా నిర్మించేందుకు నంద్యాల జిల్లా ఆర్అండ్‌బిశాఖ గత ఏడాది టెండర్లు పిలిచింది.ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల నుండి నందా ్యల జిల్లా శ్రీశైలం డ్యాం వంతెన వరకు ఎక్కడైతే పనులు అవసరమైనాయే అక్కడ పనులు చేసేందుకు సుమారు 1.2 కిలోమీటర్ల మేర వరకు పనులు నిర్వహించేదుకు సన్నాహాలు పూర్తి చేసింది.పనుల వ్యయంకు సంబందించి గుత్తేదారునికి కేటాయించినది రూ.2కోట్ల 80లక్షలు కేటాయించారు.ఈ నేపధ్యాంలోనే టెండర్ల ప్రక్రియలో రావులపాలేంకు చెందిన శ్రీలక్ష్మికన్‌స్ట్రక్షన్ పనులు దక్కించుకుంది.సైడ్ గోడవాల్స్ పనులు ప్రారంబించిన గుత్తేదారుడు నాణ్యతకు తీలోధాకాలు ఇచ్చె విధంగా చకచక పనులు చేయడం వెనుక పలు అనుమానాలు కలుగుతున్నాయి.నిర్మాణ గోడకు సరియైనంత నీటి తడుపు(కీరింగ్) జాడే లేదు.ఇక్కడ సంబంధిత శాఖ ఇంజనీర్ల పర్యవేక్షణ లేకపోవడంతో అగ్రిమెంటు నియమ నిభందనలుకు తుంగలోత్రొక్కి పనులు జరుపుతున్నాడా...?అన్న అనుమానాలు కలుగుతున్నాయి.గోడ నిర్మా ణ పనుల్లో మెతాదుకు మించి డస్ట్‌పోడి వాదుతున్నాడని...?నాణ్యతకు తిలోదాకాలు ఇచ్చె విధంగా క్వాంటిటి మేర వాడాల్సిన సిమెంటు వేయడం లేదని...?గోడవాల్స్ దిగవబాగం



లోతును తగ్గించి పైపైన పనులు చేస్తున్నాడని...?నిర్మించిన గోడవాల్స్‌కు నీటిని సంపూర్ణంగా అందించడం లేదని...?తదితర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గుత్తేదారునికి పనుల అప్పగింతల్లో ఏయే నియమ నిబందనలు ఉన్నాయే వాటి ప్రకారం దగ్గరుండి పనులు చెయించాల్సింది అధికారుల బాధ్యత కాదా...?పనుల ప్రారంభం నుండి సంబందిత శాఖ అధికారులు కన్నెత్తి చూడలేదన్న విమర్శలు వినబడుచున్నాయి.పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం గుత్తేదారునికే వదిలివేయడంలోని పలు అనుమానాలు శోదిస్తున్నాయి.కేవలం గుత్తేదారుని దగ్గర పనిచేసే వర్కర్లే పనులు చక్కబెడుతున్నారంటేనే ఇక్కడ ఇంజనీర్ల పర్యవేక్షణ కొరవడినట్లే కదా.గుత్తేదారునితో సంబందిత యంత్రాంగం ఏమైన లోగుట్టు ఒప్పందాలు కుదుర్చుకున్నారా...?లేక పోతే గుత్తేదారుడు చేస్తున్న పనుల పర్యవేక్షణకు అధికారులు ఎందుకు జాడలేకున్నారు...? నాణ్యతకు తిలోధాకులు ఇచ్చే విధంగా పనులు నిర్వహించిన తమకేందుకులే అన్న యంత్రాంగం అలోచననా...?ఈ ప్రశ్నల్లోని అంతర్యం ఏమైన ఉందా...?వీటికి అన్నింటికి సంబందింత అధికారులు నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉంది.

ఆ శాఖ ఈఈ వివరణ:-గుత్తేదారు చేపట్టిన సైడ్‌గోడవాల్స్ పనుల నాణ్యత విధివిదానాలపై ఆర్అండ్‌బి శాఖ నంద్యాల ఈఈ శంకర్‌రెడ్డితో ప్రభాతవార్త పోన్‌ద్వారా మాట్లాడటం జరిగింది.గుత్తేదారుడు చేస్తున్న పనులను పరిశీలిస్తామని అన్నారు.పనుల ముగింపు సమయం గుత్తేదారునికి 6నెలల గడువు ఇవ్వడం జరిగిందని తెలిపారు.పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా తమ దిగువస్థాయి అధికారికి సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు.

## టిడిపికి షాక్..

:- రాజీనామా యోచనలో రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్‌పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు..?



**తుగ్గలి,మార్చి 23,ప్రభాతవార్త :** కర్నూలు పార్లమెంట్ టికెట్ తనకు కేటాయించలేదన్న మనస్థాపంతో పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం రామలింగయ్య పల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు,రాష్ట్ర కార్యదర్శి,మాజీ జడ్‌పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు టిడిపికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. టిడిపి కర్నూలు ఎంపి టికెట్ కోసం టిడిపి రాష్ట్ర కార్యదర్శి,మాజీ జడ్‌పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు విశ్వ ప్రయత్నం చేసినప్పటికీ తనకు ఎంపిటి టికెట్ దక్కకపోవడంతో ఆయన తీవ్ర అసంతృప్తితో వున్నారు. దీంతో ఆయన సైకిల్ పార్టీని దిగే యోచనలో ఉన్నారు. ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీల అభివృద్ధి కోసం కర్నూలు పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును కోరగా ఎంపి టికెట్ తనకు ఇస్తానంటూ ఆశ చూపి చివరికి ఒక వ్యాపారవేత్తకు కర్నూలు ఎంపి టికెట్ ఇవ్వడంతో ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. ఏళ్ల తరబడి టిడిపి పార్టీలో ఉంటూ పార్టీ కోసం కష్టపడిన తనను లెక్కచేయకుండ పక్కన పెట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కర్నూలు పార్లమెంట్ పరిధిలో ఉన్న తన అనుచరులు మద్దతుదారులు బంధుమిత్రులతో సమావేశమై కార్యకర్తల నిర్ణయం మేరకు సైకిల్ పార్టీకి గుడ్‌బై చెబుతున్నట్లు తెలుస్తోంది. తనను నమ్ముకున్న పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేయలేదన్న ఉద్దేశ్యంతోనే టిడిపికి రాజీనామా చేస్తున్నట్లు తెలుస్తోంది.

భగ్గుమన్న బత్తిన వర్గీయులు :- టిడిపి రాష్ట్ర కార్యదర్శి,మాజీ జడ్‌పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. రాష్ట్ర,జిల్లా స్థాయి నేతను ఇలా టిడిపిలో పరాభవిస్తే ఇక సామాన్య నేతలకు టిడిపిలో న్యాయం ఎలా జరుగుతుందన్న ప్రశ్న ఆయా వర్గాల్లో ఉత్పన్నమవుతోంది. టిడిపి పార్టీ అధినేత కర్నూలు పార్లమెంట్ స్థానం నిర్ణయం బత్తిన వర్గీయులకు మింగుడుపడడం లేదు. తమ నేతకు చేసిన అవమానానికి పార్టీ తగిన ఫలితం అనుభవించక తప్పదు అంటున్నారు.